గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ రమేష్ రంగనాథన్

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎం. సత్యనారాయణ మూర్తి

సివిల్ మిస్ లేనియస్ అప్పీల్ నెంబరు.7/2015

<u>ఉత్తర్వు:</u>

( తీర్పు రాసి వెలువరించిన వారు గౌరవనీయ న్యాయమూర్తి రమేష్ రంగనాథన్)

పశ్చిమగోదావరి, కొవ్వూరులోని అదనపు జిల్లా జడ్జి ఐ.ఏ.నెంబరు.368/2014 ఓ.యస్. నెం.19/2014లో వెలువరించిన ఉత్తర్వును సవాలు చేస్తూ ఈ అప్పీలు దాఖలు చేయబడింది.ప్రస్తుత అప్పీలుదారు దావా వేసిన వ్యక్తి... (వాది) మరియు ఐ.ఏలో, పిటిషనర్ అతను ఓ.యస్.నెం.19/2014 దాఖలు చేస్తూ దావా షెడ్యూలు ఆస్తికి హక్కు దారుగా ప్రకటన కోసం మరియు శాశ్వత నిషేధాజ్ఞ ఉత్తర్వు, రెస్పాండెంట్స్- ప్రతివాదులను నిలుపుదల చేయాల్సిందిగా, తన శాంతియుత స్వాధీనంలోను, అనుభవంలోను ప్రతివాదులు జోక్యం కలిగించుకోకుండా నిలుపుదల చేస్తూ ఐ.ఏ.లో తాత్కాలిక నిషేధ ఉత్తర్వు ఇవ్వాల్సిందిగా అభ్యర్ధించాడు.

పిటిషనర్ మరియు మొదటి ప్రతివాది భార్య భర్తలు.2,3 ప్రతివాదులు మొదటి ప్రతివాది తల్లిదండ్రులు. 4వ ప్రతివాది మొదటి ప్రతివాది తాత.పిటిషనర్ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో నివసిస్తున్నారు.అతను విశాఖ పట్టణం జిల్లాలోని పెందుర్తి మండాలనికి చెందిన శ్రీ యు.శ్రీనివాస రావుకు తన పేరున ఉన్న దావా షెడ్యూలు ఆస్తి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరుతూ జి.పి.ఏ ఇచ్చాడు. కానీ ఆ స్థలం ప్రతివాదులు నివాస ముందే దేవరపల్లి గ్రామంలో ఆర్.యస్.నంబరు.114లో ఉంది.

సవాలు చేయబడిన ఉత్తర్వులలో, విషయ ఆస్తి ఉన్న దేవరపల్లి గ్రామంలో ప్రతివాదులు శాశ్వత నివాసితులు అయినందున ఆస్తి వాళ్ల స్వాధీనంలోనూ, నియంత్రణలోను ఉండే సంభావ్యత అధికం అని కింది కోర్టు అభిప్రాయ పడింది.ఆస్తి హక్కు పిటిషనర్ పేరు మీద మరియు ఆస్తి పైన ఆధిపత్యం

ప్రతివాదులకు ఉన్నదన్న కారణం మీద దావా షెడ్యూలు ఆస్తిని ఇతరులకు అన్యాక్రాంతం చేయడం కానీ, అందులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టడం కాని చేయకుండాను మరియు స్థలాన్ని ఖాళీగా ఉంచాల్సిందిగాను, ఇరు పార్టీలకు యధాతథస్థితిని కొనసాగించాలంటూకింది కోర్టు ఆదేశించింది.

పిటిషనర్ తరపున విద్యావంతుడైన న్యాయవాది శ్రీ.కె.చిదంబరం వాదనలు వినిపిస్తూ పిటిషనరు జీపీఏను విశాఖ పట్నంలో నివాసముంటున్నతన తండ్రి పేరిట ఇచ్చినట్లుగా కింది కోర్టు భావించినందున తీర్పులో లోపాలున్నాయని; పిటిషనరు జీపీఏను శ్రీ.యు. శ్రీనివాసరావుకు ఇచ్చాడని తన తండ్రి పేర ఇవ్వలేదని; ఆస్తి దేవరపల్లిలో ఉందన్న నిమిత్త మాత్ర వాస్తవం ఆధారంగా ఆస్తికి ప్రతివాదుల అధీనంలో ఉన్నట్టుగా అభిప్రాయానికి రావాల్సిన ఆవశ్యకత లేదని; తగిన సాక్ష్యాధారాలు లేకుండా ఆస్తి ప్రతివాదుల అధీనంలో ఉన్నట్టు, వాళ్లు కేవలం అదే గ్రామంలో అనగా షెడ్యూలు ఆస్తి ఉన్న చోట నివసిస్తున్న కారణంగా ఆస్తి వాళ్ల స్వాధీనంలో ఉందని కింది కోర్టు పొరపాటు నిర్ణయానికి వచ్చి ఉత్తర్వులు జారీ చేశారని వాదించాడు.

దీనిపై ప్రతివాదుల తరపున విద్యాంతుడైన న్యాయవాది శ్రీ సాయి గంగాధర్ చామర్తి సమాధానమిస్తూ పిటిషనర్ యునైటెడ్ స్టేట్స్ లో నివాసముంటాడని; అతని జీపీఏ హోల్డర్ కూడా విశాఖ పట్టణం జిల్లా వాస్తవ్యుడే అయినందు వల్ల పశ్చిమగోదావరి జిల్లాలోని దేవరపల్లి గ్రామంలోని దావా షెడ్యూలు ఆస్తి శాంతియుత ఆధిపత్యం తనదని అనలేదని, అడగ లేదని; ప్రతివాదులు దేవరపల్లిలో నివశిస్తూన్నారని, వాళ్లు విషయ భూభాగంలో నీటి పంపు కనెక్షన్ పొందారని; తాము సదరు స్థల స్వాధీనత కలిగి ఉన్నామని తెలియజేయడానికి వాళ్లు 19.08.2014 నాటి నీటి పంపు కనెక్షన్ రసీదు మరియు ఈ వ్యవహారంలో ప్రమేయమున్న అన్య వ్యక్తి ప్రమాణ పత్రాలతో (అఫిడవిట్లు) సహా ఈ మేరకు కోర్టులో దాఖలు చేశారని; దావా షెడ్యూలు ఆస్తి వాళ్ల అధీనంలో ఉందని, పిటిషనరు అధీనంలో లేదనే నిర్ణయానికికింది కోర్టు రావటం సబబేనంటూ కేసును కొట్టివేయాలని కోరాడు.

అందువల్ల, ప్రతివాదులు, ఎగ్జిబిట్స్ ఆర్.1నుండి ఆర్.3 (నీటి పంపు కనెక్షన్) రసీదులు మరియు ఈ వ్యవహారంలో ప్రమేయమున్న అన్య వ్యక్తి (ప్రమాణ పత్రలు) దాఖలు చేశారన్న విషయంలో ఎలాంటి సందేహము లేకపోయినా, ఇరువర్గాలు దాఖలు చేసిన ఎగ్జిబిట్స్ లో వీటిని పరిగణనలోని తీసుకున్నట్టుగా కింది కోర్టు ఉత్తర్వులలో ప్రస్తావించలేదు.అంతేకాదు, ప్రతివాదులు స్వాధీనత కలిగి ఉన్నారనే విషయాన్ని కింది కోర్టు తన ముందుంచిన లిఖిత పూర్వక సాక్ష్యాన్ని విస్మరించింది.

పిటిషనర్లు ఎగ్జిబిట్స్ పి.1 నుండి పి.12 ఇంకా ప్రతివాదులు ఎగ్జిబిట్స్ ఆర్.1 నుండి ఆర్.16 వరకు దాఖలు చేసినందున కింది కోర్టు అన్ని పత్రాలు, సాక్ష్యాధారాలు పరిశీలించి ఆ తర్వాత దావా షెడ్యూలు

ఆస్తికి వాస్తవ హక్కుదారులెవరో నిర్ణయించడమన్నది సముచితమే కాదు న్యాయబద్ధమైనదికూడా.

అప్పీలులో సవాలు చేయబడిన ఉత్తర్వులు రద్దు చేయడమైనది. కేసు అదనపు జిల్లా జడ్జి, పశ్చిమగోదావరి, కొవ్వూరుకు తిప్పి పంపవాల్సింది గాను, ఇరు పక్షాల న్యాయవాదుల ప్రతి వినతులు కోర్టు పరిగణనలోకి తీసుకుని ఐ.ఏ.నంబరు368/2014 (ఓ.యస్.నవంబరు 19/2014)లో శాసనాన్ని అనుసరించి మరల కొత్తగా ఉత్తర్వులు వెలువరించాల్సిందిగా ఆదేశించడమైనది.

ఆ ప్రకారంగా సివిల్ మిస్ లేనియస్ అప్పీలు పరిష్కరించడమైనదిపెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే కూడా పరిష్కరించడమైనది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.

రమేష్ రంగనాథన్, న్యాయమూర్తి

ఎం.సత్యనారాయణ మూర్తి, న్యాయమూర్తి

02 మార్చి, 2015